మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :253 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 11-02-2025 పేజీలు :4 వెల : 2రూ

## హైడ్రాకు మరో కీలక బాధ్యత



హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా ఉన్నతాధికారులకు సోమవారం హైదరాబాద్‌లో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా పటిష్టమైన చర్యలకు ఉపక్రమించాలని చెప్పారు.ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

## భారత్‌ను అస్థిరపరిచేందుకు బైడెన్ హయాంలో కుట్ర..!

ఉగ్రవాద కార్యాకలాపాలు, నకిలీ కరెన్సీ సహా వివిధ మార్గాల్లో భారతదేశాన్ని అస్థిరపర్చడమే తమ విదేశీ విధానంగా పెట్టుకున్న దేశం పాకిస్తాన్. తమ నేలపై ఉగ్రవాదులను తయారుచేసి, వారికి సైనిక శిక్షణనిచ్చి, అధునాతన మారణాయుధాలు అందజేసి భారత్‌లో విధ్వంసాలకు పన్నిన కుట్రలు అన్నీ ఇన్నీ కావు. ఇది యావత్ ప్రపంచానికి తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా సైతం పాకిస్తాన్ మార్గాన్ని ఎంచుకున్నట్టు స్పష్టమైంది. భారత్, బంగ్లాదేశ్ సహా మరికొన్ని దేశాలను అస్థిరపరిచేందుకు ఆ దేశం కుట్ర పన్నింది. ఇందుకోసం భారీ మొత్తంలో నిధులను వెచ్చించింది. ఈ రహస్యాన్ని స్వయానా ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బయటపెట్టారు. తన కంటే ముందు అధ్యక్షుడిగా పనిచేసిన జో బైడెన్ హయాంలో ఈ కుట్ర జరిగిందని వెల్లడించారు. పేద దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలతో పాటు మిత్రదేశాలకు వివిధ రూపాల్లో సహాయం అందించడం కోసం ఉద్దేశించిన "యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్"



నిధులను తమ రాజకీయ ఎజెండాను అమలు చేయడం కోసం దుర్వినియోగం చేశారని ట్రంప్ ధ్వజమెత్తారు. అమెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోస్‌కు %ఖూూ×ణ% నుంచి 260,000,000.00 డాలర్ల నిధులను అందించారని, ఈ నిధులతో అల్లర్లు, అశాంతి సృష్టించి తద్వారా ప్రభుత్వాలను మార్చడం కోసం వినియోగించారని ట్రంప్ ఆరోపించారు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఉక్రెయిన్, సిరియా, ఇరాన్, పాకిస్తాన్, ఇండియా, యూకేతో పాటు అమెరికాలోనూ ప్రభుత్వాలను మార్చడం కోసం వినియోగించారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన %శ% (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. అంతకంటే ముందు ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే బడ్జెట్‌ను ఫ్రీజ్ చేసి స్క్రూటినీ ప్రారంభించారు.

## రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్.. కీలక ఆదేశాలు



హైదరాబాద్, ఫిబ్రవరి 10 : మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు.

## ప్రాణదాతగా నిలిచిన యువ డాక్టర్..!

డాక్టరై ప్రజల ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశంతో వైద్య వృత్తి ఎంచుకున్న ఓ యువ డాక్టర్.. తన మరణంలోను ప్రాణదాతగా నిలిచింది. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం నంగివాండ్లపల్లికి చెందిన భూమికారెడ్డి 2లో

## బీసీ మంత్రం.. అన్ని పార్టీలదీ అదే తంత్రం..

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎక్కడా కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని.. పూర్తి స్థాయిలో లక్ష మందికిపైగా సిబ్బందిని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రీయంగా సర్వే చేశామంటూ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. తదనుగుణంగా పథకాలు , రిజర్వేషన్లు ఉంటాయని.. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని, ఇవాళ ఎందుకు విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. కులగణనపై బీజేపీకి మాట్లాడే అర్హత లేదని అంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలల్లో ఇప్పటి వరకు కులగణనకు సంబంధించి సర్వే చేవారా.. బీసీలకు న్యాయం చేశారా.. మరి ఇవాళ బీసీల గురించి బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.



## రసవత్తరంగా నల్లగొండ -ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!




నల్గొండ – ఖమ్మం – వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది. పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్ సంఘాల మధ్య పోటీ వాడివేడిగా సాగుతోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు యూటీఎఫ్ ప్రయత్నిస్తుండగా, ఈ సారైనా గెలిచి కోల్పోయిన స్థానాన్ని నిలబెట్టుకోవాలని పీఆర్టీయూ పావులు కదుపుతోంది. మరో వైపు ఎలాగైనా బోణీ కొట్టాలన్న లక్ష్యంతో టీపీయూఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఆసక్తికరంగా మారింది.వరంగల్–ఖమ్మం– నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు నగారా మోగింది. మార్చి నెల 29వ తేదీతో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికను నిర్వహిస్తోంది. నల్లగొండ కలెక్టరేట్‌లోనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగియనుంది. ఫిబ్రవరి 11న స్క్రూటినీ, 13వ తేదీన ఉపసంహరణ, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. కాగా, ఇప్పటి వరకు 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్లు దాఖలు చేశారు. ఇక, ఈ ఎన్నికకు నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 12 జిల్లాల్లో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా 24,905 మంది టీచర్లు ఓటు హక్కును

## కొడంగల్ గడ్డపై నుంచి సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సంచలన సవాల్

సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్ష చేపట్టింది. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. లగచర్ల, రోటిబండతండా, హకీమ్‌పేట్, పోలేపల్లి, పులిచెర్లకుంట తండా రైతులను కేటీఆర్ కలిశారు. రైతు నిరసన దీక్షలో మాట్లాడిన కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డికి సంచలన సవాల్ విసిరారు. తాను రైతు నిరసన దీక్షకు వస్తున్నట్లుగా లేదని.. కొడంగల్‌లో ఉ



## రామరాజ్య స్థాపన రాజ్యాంగబద్ధంగా జరగాలి..



చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ దాడిపై త్రిదండి చిన్నజీయర్ స్వామి తీవ్రంగా ఆక్షేపించారు. రంగరాజన్‌పై జరిగిన దాడి యోగ్య మైన కాదన్నారు. ప్రస్తుతం సమాజంలో దేవాలయాల అర్చకుల పరిస్థితి బాగా లేదన్న ఆయన, వారి ఆర్థిక పరిస్థితి విద్యా అవకాశాలు లేకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయన్నారు. రంగరాజన్ పై జరిగిన దాడి విషయం నాకు తెలిసిందని, హింస ద్వారా రామరాజ్యం స్థాపన అనేది అసాధ్యమన్నారు. సమాజంలో హింసకు తావు లేదన్న ఆయన, తీవ్రవాదంతోను ఉగ్రవాదంతోను సాధించేది ఏమీ లేదన్నారు. కేవలం తాత్కాలిక లాభాలు చేకూరావచ్చు, కానీ అది శాశ్వతం కాదన్నారు. రామరాజ్య స్థాపన రాజ్యాంగబద్ధంగా జరగాలని 2లో

# ప్రాణదాతగా నిలిచిన యువ డాక్టర్..!

హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన కారు ప్రమాదంలో డాక్టర్ భూమిక రెడ్డి తీవ్ర గాయాల పాలయ్యారు. వారం రోజులు మృత్యుతో పోరాడిన డాక్టర్ భూమికారెడ్డి.. చికిత్సపొందుతూ ప్రాణాలు విడిచారు.అయితే తాను మరణిస్తే అవయవదానం చేసి పలువురు ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు, స్నేహితులకు చెప్పిన డాక్టర్ భూమికా రెడ్డి.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తల్లిదండ్రులకు తీవ్ర విషాదాన్ని నింపింది. ఒక్కగానొక్క కుమార్తెను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో కూడా డాక్టర్ భూమికా రెడ్డి తల్లిదండ్రులైన నందకుమార్ రెడ్డి, లోహిత దంపతులు తమ బిడ్డ కోరిక తీర్చాలనుకుని అవయవదానానికి అంగీకరించారు. అలా భూమికా రెడ్డి ఊపిరితిత్తులు, గుండె, కాలేయం, కిడ్నీలను వేర్వేరు ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్న రోగులకు అవయవ దానం చేశారు. అలా మరణంలోనూ యువ డాక్టర్ భూమికా రెడ్డి ప్రాణదాత అయ్యారు. డాక్టర్ భూమికా రెడ్డి మరణంతో ఆమె స్వగ్రామం నంగివాండ్లపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి. మరణించి.. ఐదుగురికి పునర్జన్మ ఇచ్చిన భూమికా రెడ్డి మానవత్వాన్ని%ౌ% గ్రామస్తులు కొనియాడారు.

# రామరాజ్య స్థాపన రాజ్యాంగబద్ధంగా జరగాలి..

చిన్నజీయర్ స్వామి ఆకాంక్షించారు. అది ఏ ఒక్కరితో సాధ్యం కాదు. సమాజంలోని ప్రజలందరూ అనుకుంటేనే రామ రాజ్య స్థాపన జరుగుతుందన్నారు. మరోవైపు ఈ దాడిని దేవాలయ, అర్చక వ్యవస్థపై జరిగిన దాడిగా గుర్తించాలన్న వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్..ఘటనకు పాల్పడ్డ విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇదిలావుంటే, చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిని అనపర్తికి చెందిన వీరరాఘవరెడ్డిగా గుర్తించారు పోలీసులు. ఫిబ్రవరి 7వ తేదీన తన అనుచరులతో కలిసి చిలుకూరులోని రంగరాజన్ నివాసానికి వెళ్లాడు. వీరరాఘవరెడ్డి. తెలుగు రాష్ట్రాల్లో రామరాజ్య స్థాపనకు సైన్యాన్ని తయారు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. చిలుకూరు ఆలయానికి వచ్చే భక్తులను తన సైన్యంలో చేర్పించాలని డిమాండ్ చేశారు. వీరరాఘవరెడ్డి ప్రతిపాదనకు ఒప్పుకోని అర్చకుడు రంగరాజన్..తానెందుకు అలా చేస్తానని ప్రశ్నించారు. అలాంటి చర్యలు సమాజానికి ప్రమాదకరమని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో తాను చెప్పినట్టు వినాలంటూ రంగరాజన్‌పై దాడి చేశాడు. వీరరాఘవ రెడ్డి. రంగరాజన్‌పై దాడి తర్వాత బెదిరిస్తూ వీడియో రికార్డ్ చేశాడు.

# కొడంగల్ గడ్డపై నుంచి సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సంచలన సవాల్

పఎన్నిక వచ్చి రేవంత్ రెడ్డి ఓడిపోయి, పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక చేసే విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్టుగా అనిపిస్తుందంటూ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి ఉపఎన్నికకు రావాలని సవాల్ విసిరారు.

# దొడ్డి కొమరయ్య సినిమా కు క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవురుప్పల మండలం కడవెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందిస్తున్న సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. దొడ్డి కొమురయ్య త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్రను ప్రస్తావించారు.

దొడ్డి కొమురయ్య గారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. 1946 జూలై 4న, కడవెండి గ్రామంలో భూస్వాముల అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికింది.

ఈ సినిమా ద్వారా దొడ్డి కొమురయ్య జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి కొత్త తరాలకు చేరువ కానుంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకోవడానికి ఈ చిత్రం ఒక మంచి అవకాశం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, చిత్ర యూనిట్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



# రసవత్తరంగా నల్లగొండ -ఖమ్మం -వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!

వినియోగించుకోనున్నారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ కూడా నల్లగొండలోనే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది.ప్రస్తుత ఎన్నికల్లో యూటీఎఫ్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, పీఆర్టీయూ తరపున శ్రీపాల్ రెడ్డితోపాటు ఒకప్పుడు కీలకంగా పని చేసిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. బీజేపీ అనుబంధ సంఘమైన టీపీయూఎస్ నుండి సరోత్తమ్ రెడ్డి, ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పోటీ పడుతున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నిక ఆసక్తికరంగా ఉంది. గత ఎన్నికల్లో పీఆర్టీయూ నుండి పోటీ చేసిన పూల రవీందర్ కు వ్యతిరేకంగా సరోత్తమ్ రెడ్డి బరిలో ఉండడంతో ఓట్లు చీలి పరోక్షంగా యూటీఎఫ్ విజయానికి దోహదపడింది. గత ఎన్నికల్లో బీసీ, ఓసీ నినాదం బలంగా పని చేయడంతో ఓటర్లు రెండు వర్గాలుగా చీలి పోయారు. దీనికి తోడు అప్పుడు ఎమ్మెల్సీగా గెలిచిన రవీందర్ బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం వివాదాస్పదమైంది. తర్వాత రవీందర్ రెండోసారి పీఆర్టీయూ, బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేయగా ఓటమి పాలయ్యారు.

పీఆర్టీయూ చీలిక లాభం ఎవరికి%ప్రస్తుత ఎన్నికల్లో పీఆర్టీయూ తరపున శ్రీపాల్ రెడ్డి పోటీ చేస్తుండడంతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదాన్ని భుజానికెత్తు కున్నారు. జాక్టో మద్దతు ఇస్తున్న రవీందర్ కు కొన్ని బీసీసంఘాలు మద్దతు ప్రకటించాయి. బిజెపి మద్దతుతో బరిలో దిగిన సరోత్తమ్ రెడ్డి.. టీపీయూఎస్ తోపాటు పీఆర్టీయూ ఓటర్లు తన వైపే ఉన్నారని చెబుతున్నారు. టీచర్లలో ఉన్న ప్రధాని మోదీ చరిష్మా తన గెలుపుకు దోహదపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న హర్షవర్ధన్ రెడ్డి లు కూడా గెలుపు పై ధీమాతో ఉన్నారు. ఈ నలుగురు అభ్యర్థులు గతంలో పీఆర్టీయూలో కీలకంగా వ్యవహరించారు. పీఆర్టీయూలో ఏర్పడిన చీలిక ఎవరికి కలిస్తోందోనన్న చర్చ జోరుగా సాగుతోంది.

దీంతో ఎమ్మెల్సీ పోరు రసవత్తరంగా మారింది.

సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు యూటిఎఫ్ ప్రయత్నం..సిట్టింగ్ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి మరోసారి యూటిఎఫ్ తరఫున బరిలో దిగారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందకు యూటీఎఫ్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరోసారి తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. గత ఆరేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్సీ కోటా కింద వచ్చిన రూ.9 కోట్ల నిధుల్లో 96 శాతాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులకల్పనకే ఖర్చు చేశారు. ఎమ్మెల్సీగా తనకు వచ్చిన అలవెన్స్, వేతనాన్ని కూడా సంఘానికే డిపాజిట్ చేశానని, కేవలం పెన్షన్ తోనే ఆరేళ్లుగా ఎమ్మెల్సీగా సేవ చేశానని ఆయన గుర్తు చేస్తున్నారు. పీఆర్టీయూలో పని చేసిన నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండడంతో పరిస్థితులు తనకే అనుకూలంగా ఉంటాయనే ధీమాతో ఆయన ఉన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల క్యాంపెయిన్ చేస్తున్నారు. టీపీటీఎఫ్ సహా లెక్చరర్లు, ప్రొఫెసర్లు, గురుకులాల మద్దతును ఆయన కూడగడుతున్నారు. అందరి నినాదం ఒక్కటే..టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఒకే నినాదంతో ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. సీపీఎస్ రద్దు, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద జీతాలు, టీచర్ లందరికీ హెల్త్ కార్డులు, విద్యారంగాన్ని మరింత పటిష్టం చేస్తామని హామీలు ఇస్తున్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏల విడుదలకు చర్యలు తీసుకుంటామని ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు నెల రోజులు కూడా లేకపోవడంతో అభ్యర్థులు ప్రచారాన్ని స్పీడప్ చేశారు. పగటి పూట ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్న క్యాండిడేట్లు, రాత్రి వేళల్లో దావత్, విందు భోజనాలతో మీటింగ్ లు నిర్వహిస్తున్నారు. గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు ఆసక్తికరంగా మారిన ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది.

# ఘనంగా జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

కాజీపేట్ ఫిబ్రవరి 10 నమస్తే హైదరాబాద్

ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి 60వ జన్మదిన వేడుకలు ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 47 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాల మరియు శాలువా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ ఇమ్మడి బాబు గారు కసర్ల నాగేష్ సత్యవరం మధుకర్ అశోక్ గంగుల రాజి రెడ్డి చిన్న సురేందర్ విక్రాంత్ దేవర రమేష్ మాచర్ల శేఖర్ మహిళా నాయకురాలు అర్చన గారు ప్రగతి యూత్ మెంబర్స్ చింటూ, ప్రేమ్, అఖిల్ ,మున్నా, వినోద్, బన్నీ ,మరియు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జంగా అభిమానులు పాల్గొన్నారు



# ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

## విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలి: వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్



హనుమకొండ ఫిబ్రవరి 10 నమస్తే హైదరాబాద్ ఎస్ సి ఈ ఆర్ టి, రాష్ట్ర విద్యాశాఖ మరియు ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్ పి ఎస్ టి) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఎఫ్ పి ఎస్ టి ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెనిశెట్టి కృష్ణమూర్తి ,పకుందూరు సందీప్ రెడ్డి తెలిపారు. ప్రతి మండలంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన ముగ్గురు విద్యార్థులు పాల్గొన్న టాలెంట్ టెస్ట్ లో రాయపర్తి మండలం కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి సాయి వర్ధన్ 40 మార్కులకు 38 మార్కులు సాధించి ప్రథమ స్థానం, ఆ రెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖిలా వరంగల్ విద్యార్థి నిశ్చల్ కార్తికేయ37 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, నర్సంపేట మండలం రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఏ సాయికిరణ్ 37 మార్కులు సాధించి తృతీయ స్థానం పొందినట్లు, వీరికి గైడ్ టీచర్ గా వ్యవహరించిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రఘు, సత్యం, వెంకటరమణ, నళినిలను విద్యార్థులను జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి అభినందించారు.వరంగల్ లోని ప్రభుత్వ కృష్ణ కాలనీ ఉన్నత పాఠశాలలో ఆన్ లైన్ వేదికగా జరిగిన టాలెంట్ టెస్ట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టుల ద్వారా తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని, పోటీ పరీక్షల యుగంలో టాలెంట్ టెస్టులు రాయడం ద్వారా విద్యార్థులు పరీక్షలను ఎదుర్కోవడంలో తగిన సన్నద్ధత పొందుతారని తెలిపారు. ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో పాఠశాల మండల, జిల్లా ,రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని నూతన ఆవిష్కరణల వైపు దృష్టిసారించాలన్నారు. నేడు కంప్యూటర్ యుగంలో ప్రతి పని వివిధ రకాల సైన్స్ ఉపకరణాల ద్వారానే నిర్వహిస్తున్నామని, అధునాతన సాంకేతిక నైపుణ్యాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు.

వరంగల్ ఎంఈఓ గంప అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలోని శాస్త్రీయ నైపుణ్యాలను వెలికి తీయుటకు టాలెంట్ టెస్టులు దోహదం చేస్తాయని, నూతన శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా టెక్నాలజీ రంగంలో ముందంజ వేయాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా పలు మల్టీ నేషనల్ కంపెనీలకు అధినేతలుగా భారతీయులు ఉన్నారని, విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా రూపొందాలని, నిత్యం నూతన శాస్త్రీయ పద్ధతుల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని, విద్యార్థుల నుండి నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ఎఫ్ పి ఎస్ టి ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెనిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారికి వచ్చేవారం రాష్ట్ర స్థాయి టాలెంట్ నిర్వహిస్తారని తెలిపారు. నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వెనిశెట్టి కృష్ణమూర్తి ,సందీప్ రెడ్డి ఇతర బాధ్యులు వేణు కుమార్, డి.అనంతగిరి, పిన్నింటి బాలాజీ రావు, విశ్వేశ్వర్, కిరణ్ ,సంతోష్ కుమార్, జోగయ్య మరియు వివిధ మండలాల నుండి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

## భారతీయులకు బేడీలు వేసి పంపిస్తున్న ట్రంప్ దురహంకార చర్యల్ని ఖండించండి

## స్వదేశస్థులకు బేడీలు వేసిన స్పందించని మోడీ

## కొత్తపల్లి రేణుక సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 10: భారతీయులకు బేడీలు వేసి పంపిస్తున్న ట్రంప్ దురహంకార చర్యల్ని ఖండించాలని, స్వదేశస్థులకు ట్రంప్ బేడీలు వేసిన స్పందించని మోడీ చర్యలు సిగ్గు చేటని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ చౌరస్తాలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో భారతీయులను నేరస్తులుగా చెప్పి యుద్ధకైదిలను ట్రీట్ చేసినట్లు చేతులకు, కాళ్లకు బేడీలు వేసి పంపిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దురఅహంకారపూరిత చర్యలను ఖండిస్తూ ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ ప్రపంచ దేశాల ప్రజల్ని అమెరికా అధ్యక్షులు ట్రంప్ అవమాన పరుస్తూ, ఆత్మభిమానం దెబ్బతినెలాగా జులుం ప్రదర్శించడం సిగ్గు చేటు అన్నారు. ప్రపంచ దేశాలు ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తు నిరసన తెలుపుతుంటే మన దేశప్రధాని మోడీ మాత్రం మౌనం వహిస్తూ ట్రంప్ కు మద్దత్తు ఇవ్వడం శోచనీయం అన్నారు. ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కోసం మద్దుత్తు ఇచ్చినందుకు మోడీకి ట్రంప్ ఇలా షాక్ ఇచ్చాడని అన్నారు. భారతీయ పౌరులను అవమానంకు గురిచేసిన బిజెపి పార్టీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తోటి హిందువులకు తీవ్రమైన అవమానం జరిగిన స్పందించక పోవడం దగకోరు తనమే అవుతుంది అన్నారు. హిందువుల కోసమే పనిచేస్తున్నామంటున్న ప్రధాని మోడీ హిందువులపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేస్తున్న అకృత్యాలను ఖండించక పోవడం తన నకిలీ హిందుత్వాన్ని తెయలియజేస్తుంది అన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్, భారత ప్రధాని మోడీ ఇద్దరు తోడుదొంగలే అని వీరి మతవాద కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్, చిత్తలూరి లింగయ్య, పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ,ఐతరాజు పద్మ, టియూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, జక్కుల శేషగిరి, ఆటో యూనియన్ నాయకులు పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ మరమ్మతులు పనులు పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం రోడ్డు సత్యలక్ష్మి నగర్ కాలనీ వద్ద మంజీర మంచి నీటి పైప్ లైన్ పగిలిపోయింది. ఈ క్రమంలో జలమండలి అధికారులు వెంటనే పునరుద్ధరణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులు,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవ్వడంతో ,వాటి జీవిత కాలం తగ్గడంతో కరెంట్ అన్ ,ఆఫ్ చేసే క్రమంలో గ్యాస్ వాయువు ఏర్పడి పగిలిపోతాయి అన్నారు. ఇటువంటి



సమస్య పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా జలమండలి, జిహెచ్ఎంసి ,ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకుని పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు పుట్టినరోజు సందర్భంగా. రాయపర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసిన మాచర్ల బాబు కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి. సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరుణ్. తదితరులు. పాల్గొన్నారు.

# శాసనమండలి డీప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను కలిసి దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం నాయకులు

మేడిపల్లి ఫిబ్రవరి 10 బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీ శ్రీ పెద్దమ్మ తల్లి కమిటీ సభ్యులు,దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం సభ్యులు,మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతరబోయిన కృపాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ని అయున నివాసంలో



మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బండ ప్రకాష్ ని దేవేందర్ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం గురించి వివరించారు. ఆలయ అభివృద్ధి సహకరించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుక్కల రాజు,ప్రధాన కార్యదర్శి ఎల్ల బిక్షపతి,ఉపాధ్యక్షుడు కుక్కల వెంకటేష్,గుండవేని శ్రీనివాస్,కోశాధికారులు కుక్కల స్వామి,హనుమంతు రాజు,సంయుక్త కార్యదర్శి బండారి రాజు,సాంస్కృతిక కార్యదర్శి ఈగ సాయికిరణ్, ముఖ్య సలహాదారులు ఎల్ల మల్లేష్,ముత్యాల సత్తయ్య, పంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బుమయ్య మృతదేహానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రోజు భాస్కర్ చారి వారి తండ్రి రుద్రోజు బుమయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మృతి చెందిన రుద్రోజు బుమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపిన. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు. గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహులు, బోనగిరి యాకస్వామి. మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్. మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్. ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగారి ఉమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఏరియా ఆసుపత్రి ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆసుపత్రి ముందు పేషంట్ కేర్ , శానిటేషన్, సెక్యూరిటీ ఉద్యోగులు సోమవారం ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో గత 4 రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని ,ఏజెన్సీ నిర్వాహకులు జీతాలు సమయానికి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కుటుంబాన్ని పోషించుకోవడా నికి అప్పులు చేశామని,రెక్కాడితే డొక్కాడని మాకు ప్రభుత్వం వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, యం.రాజు, సిద్ధి రాములు, సుబ్రమణ్యం, చేన్నమ్మా, అమృత, మానేమ్మ, మహ్మద్ అభేద్, మంజు, ఎం. రమ, నవ్య, సుజాత, మల్లీశ్వరి, బి. లక్ష్మి, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంటలను సందర్శించిన ఏవో కృష్ణ కాంత్

నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి ) మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఏసంగి సీజన్లో సాగుచేసిన పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పద్దెనిమిది వేల ఐదు వందల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారని అంచనా. అందులో భాగంగా సాగుచేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అంతర్జాలంలో నమోదు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని జె.శ్వేత రైతులు ఆకుల వెంకన్న బిక్షం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న గుజ్జ దీపిక యుగంధర్ రావు దంపతులు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 10:** తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారిని ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ నందు సూర్యాపేట జిల్లా మొట్టమొదటి జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు దంపతులు వారి 25 వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం వారిని కెసిఆర్ గారు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు.

## బబ్బురి శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా. సోమవారం హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న బబ్బురి శ్రీకాంత్ గౌడ్ కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు.

## బుమయ్య మృతదేహానికి నివాళులర్పించి అంతక్రియలో పాల్గొన్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కర్ వారి తండ్రి రుద్రోజు బుమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు . విషయం తెలుసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ . మృతి చెందిన బుమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. అంతక్రియలో పాల్గొన్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారితో పాటు పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ఉప్పల ప్రకాష్ . గ్రామ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం. బుగ్గయ్య, కన్న యాదగిరి, గను పాక రవి, గొడిశాల శీను, జాటోత్ నవీన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మల్లిపెద్ది వెంకట్ రెడ్డి, మాసంపల్లి మహేందర్, కారు పోతుల మహేష్, కారు పోతుల సతీష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,





## తుంగతుర్తిలో ఘనంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సీతన్న జన్మదిన వేడుకలు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 10:** తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తునికి సాయిలు గౌడ్, మట్టపల్లి వెంకట్, కడారి దేవదాస్, తాటిపాముల సుధాకర్, బానోతు పూర్ణనాయక్, ఉప్పుల నాగమల్లు, నల్లబెల్లి వెంకటేష్, పోలేపల్లి కిరణ్, బొజ్జ సాయికిరణ్, బొంకూరి మల్లేష్, వెంకటనర్సు, పులుగుజ్జ మహేష్, పోడేటి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి - ఎస్సై ఎం. ఐలయ్య



**నాగారం, నమస్తే హైదరాబాద్ : %న%(ఫిబ్రవరి 10)** యువత జీవితంలో ముందుకు సాగేందుకు స్వయం ఉపాధిని ఎంచుకోవాలి అని నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో డి. వీరలక్ష్మణరాజు ఉపాధి కోసం ఏర్పరచుకున్న రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఏర్పరచుకొని జీవితంలో అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. స్వయం ఉపాధి ఏర్పాటు వలన యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య,కొండ మల్లేష్,గుండ్ల తిరుపతి,డి.వెంకన్న,ఎల్లయ్య, నరేష్,రవీందర్,జోసెఫ్,మహేష్, శివ,చంద్రశేఖర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి ఆర్ టి యు టి ఎస్ అధికారిగా అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించాలని పానగల్ ప చ్చల సోమేశ్వరాలయం లో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన దేవరుప్పుల ఉపాధ్యాయుల బృందం. మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య, తిరుపతి రెడ్డి, దోసపాటి శ్రీనివాస్, పొదల వెంకన్న, మెతుకు రాజు, రాయబారపు అశోక్, ప్రవీణ్, తదితరులు, పాల్గొన్నారు,



## తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. వరుసగా 3 రోజుల సెలవులు!

సెలవుల కోసం పాఠశాల విద్యార్థులే కాదు.. కాలేజీ విద్యార్థులు కూడా ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులకు పండగే. ఫిబ్రవరి 14, 15,16 తేదీలలో సెలవులు వస్తున్నాయి.ఇక ఉద్యోగులు ఆదివారం కాకుండా వారంలో ఇంకో ప్రత్యేక సెలవేదైనా వచ్చిందో ఇక ఎంజాయ్ అనే చెప్పాలి. ఇలా ఒక్కరోజు సెలవు వస్తేనే విద్యార్థులు, ఉద్యోగులు సంబరపడిపోతుంటారు. అలాంటిది వరుసగా మూడు రోజులు సెలవు వస్తే ఎగిరిగంతేస్తారు విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, ఉద్యోగులకు ఈ నెలలో వరుస సెలవులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14,15, 16 మూడురోజులు సెలవులు వుండే అవకాశం కనిపిస్తోంది.ఇదిలా ఉంటే తెలంగాణలో ముస్లిం జనాభా ఎక్కువగానే ఉంది. దీంతో వారి పండగలకు ప్రభుత్వం సెలవు ఇస్తుంది. ఫిబ్రవరి 14న కూడా షబ్-ఎ-బరాత్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించింది. కొన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించకపోయినా.. దాదాపు చాలా పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇక ముఖ్యంగా హైదరాబాద్ లోని పాతబస్తీ ప్రాంతంలో స్కూళ్లు, కాలేజీలకు ఫిబ్రవరి 14న తప్పకుండా సెలవు ఉండనుంది. ఇక మిగతా శాఖలకు కూడా సెలవు ఉండే అవకాశం ఉంది.ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే దినోత్సవం. ఆరోజు ఆప్షనల్ హాలిడే ఉండటం కాలేజీ యువతకు కలిసిరానుంది.ఇక ఫిబ్రవరి 15న (శనివారం) బంజారాలు ఆరాధ్యదైవంగా కొలిచే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా తెలంగాణలో బంజారా ప్రజలు ఎక్కువగానే ఉన్నారు. గతంలో బంజారాలు కూడా ఈ రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కూడా డిమాండ్ చేశారు. గత సంవత్సరం ప్రభుత్వం సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రకటించింది. ఇప్పుడు కూడా అలాగే సెలవు ఇవ్వాలనే డిమాండ్ చేస్తున్నారు బంజారాలు.ఇక 16న ఆదివారం. సాధారణంగా సెలవు ఉంటేంది. దీంతో విద్యార్థులకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి.

## ఘనంగా ఎగ్గిడి కృష్ణ జన్మదిన వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు మోటకొండూర్ మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు ఎగ్గిడి కృష్ణ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్యలో ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎగ్గిడి వెంకటేష్ ఎండి బురాన్ అనంతుల నర్సిరెడ్డి వంగపల్లి మొగులయ్య భూమండ్ల వీర మల్లేష్ జీవికపల్లి వెంకటేష్ బొట్ల పాండు బోట్ల కృష్ణ కొరటికంటి విజయ్ గంధమాల మధు సంజీవరెడ్డి కాదూరి ఏలేందర్ బొట్ల ప్రశాంత్ కొంపల్లి పరశురాం గంధమాల రాజు వంగపల్లి నరేష్ బీరకాయల కిరణ్ బీరకాయల గణేష్ కిషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..